పత్రికాప్రకటన                                                     కాకినాడ, డిశంబర్ 24, 2018.

మీకోసం ప్రజావాణిలో వచ్చిన అర్జీలు, ఫిర్యాదులను నిర్ణీతకాలంలో పరిష్కరించాలని జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారంనాడు మీ-కోసం ప్రజావాణి లో జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున, జేసి-2 సిహెచ్.సత్తిబాబు, డిఆర్ఓ ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మిఅర్జీదారుల నుండి ఫిర్యాదులు, అర్జీలు స్వీకరించి పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు అందజేశారు. మీకోసం ప్రజావాణిలో 380 అర్జీలు రాగా , వాటిని జాయింట్ కలక్టర్, జేసి-2 అందుకొని వివిధ శాఖల జిల్లా అధికారులకు అందజేసి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మీకోసంలో వచ్చిన అర్జీల పరిష్కారంలో జాప్యం ఉండకూడదని జాయింట్ కలక్టర్ సంబంధిత అధికారులకు తెలియజేశారు. మీకోసం ప్రజావాణికి అధిక సంఖ్యలో అర్జీదారులు హాజరై ఉపాధి, ఉద్యోగాలు కావాలని , భూ సంబంధిత సమస్యలు పరిష్కరించాలని, ఇళ్ళు కావాలని, పింఛన్లు, రేషన్ కార్డులు కావాలని, కుటుంబ తగాదాలు పరిష్కరించాలని అర్జీలు రాగా వాటిని ఆయా శాఖల అధికారులకు పరిష్కారం నిమిత్తం అందజేశారు. ముమ్మిడివరం మండలం అయినాపురం గ్రామానికి చెందిన మహమ్మద్ వలీ అమలాపురం మొల్లా ముస్తఫా మసీదుకు చెందిన వక్ఫ్ భూములు 21.15 ఎకరాలు ముమ్మిడివరం తహశిల్దార్ ఆధీనంలో మే, 2017 నుండి ఉన్న భూముల పంటలను ఏక్ సాల్ వేలం పాటు నిర్వహించాలని జేసికి అర్జీని అందజేయగా ముమ్మిడివరం తహసిల్దార్‌ను వారంరోజుల్లోగా వేలం పాట నిర్వహించాలని జేసి ఆదేశించారు. కపిలేశ్వరపురం మండలం కేదారిలంక గ్రామానికి చెందిన ఎర్రంశెట్టి నాగరత్నం తన ఇంటి స్థలం 10 అడుగులు ప్రక్క వారు ఆక్రమించి దౌర్జన్యం చేస్తున్నారని, న్యాయం చేయాలని జేసికి అర్జీను సమర్పించగా, పోలీసు వారిని విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామానికి చెందిన బత్తుల దిలీప్ ఎంబిఏ వరకు చదువుకున్నానని, వికలాంగుడనని, ప్రభుత్వం ఔట్ సోర్సింగ్‌లో ఉపాధి కల్పించాలని జేసికి అర్జీని సమర్పించగా, వికాస పిడిని విచారించి ఉద్యోగం కల్పించాలని ఆదేశించారు. ( ఫోటో నెం.3042), కాజులూరు మండలం మంజేరు గ్రామానికి చెందిన బొమ్మిడి శ్రీరాములు 2008 నుండి 2016 వరకు విఆర్ఓగా పని చేసి రిటైర్ అయ్యానని ఎటువంటి పింఛను రాదని సామాజిక సర్వేలో విఆర్ఓగా నమోదయినందున అంధత్వ పింఛనుగానీ, రేషన్ కార్డుగానీ రాలేదని, అంధత్వ పింఛను, రేషన్ కార్డు అందజేయాలని జేసిని కోరగా, పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని మీ-సేవ ఏఓను జేసి ఆదేశించారు. ఉప్పాడకు చెందిన తోటకూర సూర్యావతి తుఫాను బాధితులకు ఇచ్చే నిత్యావసర సరుకులు ఓసి కులస్తులకు ఇవ్వడం లేదని తెలుపగా, తుఫాను బాధితులు అందరికీ నిత్యావసర సరుకులు అందజేయాలని డిఎస్ఓకు జేసిఆదేశించారు. కాకినాడ జగన్నాధపురానికి చెందిన  కాలేజి వాసుదేవ శ్రీరామ శ్రీచరణ్ పాఠశాలలో ఉండగా కుక్క కరిచిందని, ఆయా కుక్కను తరిమిందని, సంబంధిత తరగతి ఉపాధ్యాయురాలు కుక్క కరిచి రక్తం వస్తున్నా తల్లిదండ్రులకు తెలియజేయలేదని, ఇంటికి పంపకుండా సాయంత్రం వరకు పాఠశాలలోనే ఉంచేశారని జేసి కి ఫిర్యాదు చేయగా, జిజిహెచ్ సూపరింటెండెంట్‌కు యాంటీ రేబీస్ వేక్సిన్ వేసి, మెరుగైన వైద్యం అందజేయాలని, విచారణ జరిపి  తగు చర్యలు తీసుకోవాలని డిఇఓను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )